బీసీలంతా ఆలోచన చేయాలె..

బీసీ వర్గాలు ఏకం కాకుండా ఆధిపత్యవర్గాల కుట్ర

బీసీ బిడ్డ 'కాసాని' గెలుపునకు బీసీలు క్రియాశీలకంగా వ్యవహరించాలని పిలుపునిస్తున్న బీసీ నేతలు



బీసీ కులాలను అణచివేతకు గురిచేస్తున్న రాజకీయ పార్టీలకు ఓటు వేసే విషయంలో బీసీలంతా ఆలోచన చేయాలని బీసీ సంఘాలు పేర్కొంటున్నాయి. ఎన్నో ఏండ్లుగా కులహంకారంతో ఆధిపత్య వర్గాలు కుట్ర చేసి బీసీ వర్గాలు ఏకం కాకుండా ప్రయత్నం చేస్తున్నాయని మండిపడుతున్నారు. చేవెళ్ల లోక్‌సభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ నేత ఒకరు బీసీలను చిన్నచూపు చూస్తూ చేసిన వ్యాఖ్యలు ఇందులో భాగమేనని నేతలు చెబుతున్నారు. అన్ని బీసీ వర్గాలు ఏకమైతే తమకు అధికారం దూరమవుతుందనే భయం కాంగ్రెస్ పార్టీ నేతలకు పట్టుకోవడం వల్లనే ఈ తరహా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని పేర్కొంటున్నారు. అటువంటి నేతలు అధికారంలోకి రాకుండా బీసీలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు నేతలు సూచిస్తున్నారు. చేవెళ్ల లోక్‌సభ ఎన్నికల బరిలో నిలిచిన కాసాని జ్ఞానేశ్వర్ గెలుపునకు బీసీలంతా క్రియాశీలకంగా పనిచేయాలని కోరుతున్నారు. చేవెళ్ల ఎన్నికతోనే బీసీ కులాలు రాజ్యాధికారానికి పునాది వేసుకోవాలని బీసీ నేతలు పిలుపునిస్తున్నారు.

- రంగారెడ్డి, ఏప్రిల్ 26 (నమస్తే తెలంగాణ)

జ్ఞానేశ్వర్ గెలుపు.. వెనుకబడిన కులాల అభివృద్ధికి మలుపు

చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు వెనుకబడిన కులాల అభివృద్ధికి మలుపు. బడుగు, బలహీన వర్గాల గొంతుకైన జ్ఞానేశ్వర్‌ను ఎంపీగా గెలిపించుకుంటే చేవెళ్ల పార్లమెంట్ ప్రజలకు అన్ని విధాలుగా మేలు జరుగుతుంది. ముఖ్యంగా వెనుకబడిన వికారాబాద్, రంగారెడ్డి జిల్లాలు అభివృద్ధి సాధిస్తాయి. అందుకు అన్ని కులమతాల ప్రజలు పార్టీలకు అతీతంగా కాసానిని గెలిపించాలి.

– వెంకటయ్య, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, తాండూరు

చేవెళ్ల గడ్డపై ఎగిరేది గులాబీ జెండానే..

96 కులాల బీసీ ఐక్య వేదికను ఏర్పాటు చేసి అందరినీ ఒక్క తాటిపైకి తీసుకువచ్చిన చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయం. ఎవరెన్ని కుట్రలు చేసినా, మోసాలు చేసినా చేవెళ్ల గడ్డపై కచ్చితంగా బీఆర్ఎస్ జెండా ఎగురుతుంది. బీసీల ముద్దు బిడ్డ కాసాని భారీ మెజార్టీతో ఘన విజయం సాధిస్తారు. బీసీల కోసం అనేక ఉద్యమాలు చేసిన జ్ఞానేశ్వర్‌కు బీసీల మద్దతు సంపూర్ణంగా ఉంటుంది.

– ఉమాశంకర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, తాండూరు

పార్టీలతో సంబంధం లేదు

రాజకీయ పార్టీలతో మాకు సంబంధం లేదు. పార్లమెంట్‌లో ముదిరాజ్‌లకు సంబంధించిన బాధలు, అమలుచేయాల్సిన చట్టపరమైన విషయాలు కాసానికి తెలుసు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు ఆయన చేసిన సేవలు ఎనలేనివి. జనరల్ సీట్లో పార్లమెంట్ స్థానాన్ని ముదిరాజ్ బిడ్డ పోటీ చేయడం చాలా అనందంగా ఉన్నది.

– మాణెయ్య, బీఆర్ఎస్ బీసీ సెల్ ముదిరాజ్ నవాబుపేట మండల అధ్యక్షుడు

ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారు

ఓటు బ్యాంకుగా వాడుకునే రాజకీయ పార్టీల మాటలు నమ్మి మోసపోకుండా బీసీలమంతా ఈసారి ఐక్యతతో ముందుకు వెళ్తాం. బీసీలకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. బీసీలను గత ప్రభుత్వాలు జనరల్ సీట్లలో నిలిపిన సందర్భాలు లేవు. ప్రస్తుతం జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు ఓటు వేసి గెలిపిద్దాం.

– వెంకటేశ్ ముదిరాజ్, నవాబుపేట

బీసీల గొంతు పార్లమెంట్‌లో వినిపిస్తారు

బీఆర్ఎస్ పార్టీ నుంచి పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో నిలిచిన బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌ను ఎంపీగా గెలిపిస్తే బీసీల గొంతును పార్లమెంట్‌లో వినిపిస్తారు. జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి కాసాని గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం గత 40 ఏండ్లుగా పోరాటం చేస్తూ, 96 బీసీ కులాలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన ఘనత కాసానికే దక్కుతుంది. చేవెళ్ల గడ్డపై బీసీ నేతకు ఎంపీ బరిలో నిలిచే అవకాశం కల్పించిన కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు.

– కమ్మరి శ్రీనివాస్, బీసీ నేత, షాబాద్

బీసీ నేత కాసానిని గెలిపించుకుందాం

బీసీలంతా ఒక్కటై ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీసీ నేత కాసానిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం. కాంగ్రెస్, బీజేపీలు బీసీలకు సక్రమంగా సీట్లు కేటాయించకుండా మోసం చేస్తున్నాయి. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీలను గుర్తించి 50 శాతం ఎంపీ సీట్లు బీసీలకు కేటాయించడం గొప్ప పరిణామం. చేవెళ్ల గడ్డపై బీసీ నేతకు అవకాశం రావడం సంతోషకరం.

– సురేశ్‌ముదిరాజ్, షాబాద్

కాసానికి బీసీలు అండగా నిలవాలి

చేవెళ్లలో బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న బీసీ నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌కు బీసీలందరూ ఏకతాటిపై వచ్చి గెలిపించుకోవాలి. గతంలో కేసీఆర్ రంజిత్‌రెడ్డికి, విశ్వేశ్వర్ రెడ్డిలను నమ్మి టికెట్ ఇచ్చి గెలిపిస్తే వారు స్వలాభం కోసం పార్టీలు మారారు. అలాంటివారిని మళ్లీ గెలిపిస్తే బీసీలకు న్యాయం జరుగదు. బీసీల సమస్యలపై ఒక బీసీ నాయకుడు మాత్రమే పోరాడుతాడు తప్ప ఇతరులు పోరాడరు. *– వల్లూరి రమేశ్, ఆర్‌కేపురం*

బీసీల సత్తా చాటుదాం

బీసీల ఓట్లను కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌కు వేసి బీసీల సత్తా ఏంటో చూపుదాం. కాంగ్రెస్, బీజేపీ చేవెళ్లలో అగ్రవర్ణ నాయకులకు టికెట్ ఇచ్చింది. కేసీఆర్ ఒక బీసీ నాయకుడైన జ్ఞానేశ్వర్‌కు టికెట్ కేటాయించి బీసీలకు పెద్దపీట వేస్తున్నారు. కాసానిని గెలిపిస్తే సామాజికంగా బీసీలకు న్యాయం జరుగుతుంది.

– సిద్దగోని వెంకటేశ్‌గౌడ్, ఆర్‌కేపురం

ఎన్నికల్లో మా శక్తిని చాటుతాం

వెనుకబడిన వర్గాల ఐక్యతపై కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు సరైనవి కావు. ఏండ్ల తరబడి బీసీ వర్గాలను రాజకీయపక్షాలు ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంటున్నాయి. చేవెళ్ల పార్లమెంటు స్థానాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీ బిడ్డ కాసానికి ఇవ్వడం ద్వారా ఈ వర్గాల పట్ల తన చిత్తశుద్ధిని చాటుకున్నారు. ఈ ఎన్నికల్లో జ్ఞానేశ్వర్‌నుఅధిక మెజార్టీతో గెలిపించుకుని బీసీల శక్తిని చాటుతాం.

– మోహన్ ముదిరాజ్, మియాపూర్

అహంకార వ్యాఖ్యలు సరికాదు

రాజకీయ సామాజిక సమానత్వం కోసం వెనుకబడిన వర్గాలు క్రియాశీలక పోరాటాన్ని కొనసాగిస్తూ ముందుకు సాగుతున్నాయి. బీసీలు ఎల్లప్పుడూ ఐక్యతతోనే తమ సంక్షేమం కోసం పోరు చేస్తున్నాయి. ఇట్లాంటి సమయాల్లో బీసీల ఐక్యత పట్ల కాంగ్రెస్ నేతలు అహంకారపూరితంగా వ్యాఖ్యలు చేయడం సరికాదు. చేవెళ్లలో బీసీ బిడ్డ కాసానికి ఓటు వేసి గెలిపించి పార్లమెంటుకు పంపుదాం.

– చంద్రమోహన్ సాగర్, బీసీ సెల్ అధ్యక్షుడు, మియాపూర్

బీసీలంతా ఐకమత్యంగా ఉన్నప్పుడే లబ్ధి

బీసీలంతా ఐకమత్యంగా ఉన్నప్పుడే లబ్ధి చేకూరుతుంది. కాంగ్రెస్ నాయకులు బీసీల పట్ల వ్యవహరిస్తున్న తీరు దారుణం. ఇలాంటివారికి ఓటు హక్కు, ఐక్యతతోనే తగిన గుణపాఠం నేర్పించాలి. చేవెళ్లలో బీసీల ముద్దుబిడ్డ, ఉద్యమ నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నది.

– రఘుముదిరాజ్, మైలార్‌దేవ్‌పల్లి

అన్ని వర్గాల ప్రజలకు అండగా కాసాని

అన్ని వర్గాల ప్రజలకు కాసాని జ్ఞానేశ్వర్ అండగా ఉంటారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి ఆయన శక్తి వంచన లేకుండా కృషి చేస్తారు. గతంలో ఉద్యమ సమయంలోనూ ఆయన తనదైన శైలిలో ఉద్యమించి హక్కుల కోసం పోరాడారు. రాజకీయాలకతీతంగా బీసీలు సిద్ధమై బీసీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలి.

– కొండల్‌ముదిరాజ్, కాటేదాన్

బీఆర్ఎస్ అభ్యర్థికి పట్టం కడుతాం

రాబోయే ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్‌కు పట్టం కడుతాం. కాసాని పరిగి నియోజకవర్గానికి మంచి పరిచయమున్న నాయకుడు. బీసీల సమస్యలు పరిష్కారం కావాలంటే జ్ఞానేశ్వర్‌కు ప్రజలు పట్టం కట్టాలి. ఇతర పార్టీలకు చెందిన నాయకులను గతంలో గెలిపించినా ఎప్పుడూ ప్రజల సమస్యలను పట్టించుకోలేదు.

– మందిపల్ వెంకట్,
పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర కార్యదర్శి, కులకచర్ల

బీసీ అభ్యర్థితోనే న్యాయం సాధ్యం

బీసీలకు న్యాయం జరుగాలంటే బీసీ అభ్యర్థితోనే సాధ్యం అవుతుంది. చాలా ఏండ్ల నుంచి చేవెళ్ల పార్లమెంటు నుంచి బీసీలకు ఏ పార్టీలు అవకాశం ఇవ్వలేదు. కాని బీఆర్ఎస్ అధినేత కాసాని జ్ఞానేశ్వర్‌కు ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చారు. ఈ అవకాశాన్ని బీసీలు సద్వినియోగం చేసుకొని బీసీల సత్తా ఏంటో నిరూపించాలి.

– చాకలి అంజిలయ్య,
మాజీ సర్పంచ్, బొంరెడ్డిపల్లి, కులకచర్ల మండలం

రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం

జక్కల శ్రీశైలం యాదవ్

ఎల్బీనగర్ , ఏప్రిల్ 26: మల్కాజ్‌గిరి పార్లమెంటు స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమని గడ్డిఅన్నారం బీఆర్ఎస్ అధ్యక్షుడు జక్కల శ్రీశైలం యాదవ్ అన్నారు. ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే విజయాన్ని చేకూరుస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు మాసాల్లోనే ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. ప్రజల్లో బీజేపీ, కాంగ్రెస్‌పై ఉన్న భ్రమలన్నీ తొలగిపోయాయన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం ఖాయమన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి న్యాయకత్వంలో రాగిడి లక్ష్మారెడ్డికి భారీ మెజార్టీని అందిస్తామన్నారు.

ప్రజలంతా బీఆర్ఎస్ వెంటే

తూర్పాటి చిరంజీవి

తెలంగాణలో ప్రజలంతా బీఆర్ఎస్ వెన్నంటే ఉన్నారని నాగోలు డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి అన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంటు స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఘన విజయం ఖాయమన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు కష్టాలు, నీటి కష్టాలతో పాటుగా ఇచ్చిన హామీలన్ని విఫలమయ్యాయన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంటు స్థానంలోని ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి అందించిన మెజార్టీని అందించి బీఆర్ఎస్ గెలుపునకు బాటలు వేస్తామన్నారు.

డ్రైనేజీ పైప్‌లైన్ వేయాలి

ఎల్బీనగర్ , ఏప్రిల్ 26: మోహన్‌నగర్ గ్రామంలోని ఎస్‌బీఎస్ కాలనీ వెళ్లే మార్గంలో వంద మీటర్ల పాటు నూతన డ్రైనేజీ లైన్లు ఏర్పాటు చేయాలని కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు కోరుతన్నారు. గతంలో జీహెచ్ఎంసీ అధికారులకు, జలమండలి అధికారులతో గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలోనూ ఈ సమస్యపై వివరించడం జరిగిందని వారు తెలిపారు. చెరుకు భూషణం గౌడ్ నివాసం నుంచి మోహన్‌నగర్‌లో జెండా దిమ్మ వరకు పైప్‌లైన్ మాత్రమే గతంలో వేసిన ఆరు ఇంచ్‌ల లైన్లు మాత్రం ఉండటంతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని వారు తెలిపారు. మోహన్‌నగర్ గ్రామం మొత్తంలో వన్‌ఫీట్ లైన్ వేసిన అధికారులు ఈ కొంత భాగం మాత్రం వేయకపోవడంతో పాటుగా పెరిగిన జనాభా, పక్కనే నిర్మించిన నూతన అపార్ట్‌మెంట్ సముదాయం నేపథ్యంలో డ్రైనేజీ సమస్యలు పెరిగిపోయాయని వారు తెలిపారు. తమ డ్రైనేజీ సమస్యకు నూతన పైప్‌లైన్ వేసి పరిష్కారం చూపాలని మోహన్‌నగర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ప్రతినిధులు మాణిక్‌ప్రభు, చెరుకు భూషణం గౌడ్ కోరారు.

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

సైదాబాద్, ఏప్రిల్ 26 : పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా రౌడీ షీటర్లకు సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో వారిపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయటంతోపాటు కదలికలను క్షుణ్ణంగా పరిశీలిస్తామన్నారు. రౌడీ షీటర్లందరూ పోలీసుకుల అందుబాటులో ఉండాలని, ఎటువంటి ఘర్షణలకు, బెదిరింపులకు పాల్పడ్డ కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కబురు చేసిన వెంటనే పోలీస్ స్టేషన్‌కు రావాలని సూచించారు. ఎన్నికలు ముగిసేంతవరకు నిత్యం స్టేషన్‌కు వచ్చి సంతకాలు చేయాలని, ఉల్లంఘిస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించండి

కందుకూరులో మాట్లాడుతున్న సహాయ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో సూరజ్‌కుమార్

కందుకూరు, ఏప్రిల్ 26 : ఎంపీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు కృషి చేయాలని సహాయ రిటర్నింగ్ అధికారి కందుకూరు ఆర్డీవో సూరజ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని సమావేశపు హాలులో సెక్టార్, తహసీల్దార్ మన్సిపల్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీల్ ఓలు ఓటర్ స్లిప్పులను ఇంటింటికీ తిరిగి పంపిణీ చేస్తున్నారని, స్లిప్పులను ఏ విధంగా పంపిణీ చేస్తున్నారో తనిఖీలు చేయాలని సూచించారు. ప్రతి ఓటరుకు స్లిప్పులు అందించాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో నీరు, విద్యుత్, తాగునీరు, ర్యాంపులు, మూత్ర శాలలు, మరుగుదొడ్లు, వంటి వసతులను కల్పించాలన్నారు. ఎక్కడైనా వసతులు లేకపోతే తక్షణమే ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఇబ్బందులు పడకుండా కృషి చేయాలని తెలిపారు. పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. తహసీల్దార్లు గోపాల్, మాధవిరెడ్డి, విజయలక్ష్మి, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ శేఖర్, ఎంపీడీఓలు సరిత, శైలజారెడ్డి, అధికారులు చంద్రశేఖర్, రఘు, వాణి పాల్గొన్నారు.

మజ్లిస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

జీవన్‌యార్‌జంగ్ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బలాల, తదితరులు

సైదాబాద్, ఏప్రిల్ 26 : హైదరాబాద్ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మజ్లిస్ పార్టీని గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. శుక్రవారం సాయంత్రం అక్బర్‌బాగ్ డివిజన్ పరిధిలోని మీనాహోటల్, ఈద్గా, ఎస్‌బీహెచ్ కాలనీ, జీవన్‌యార్ జంగ్ కాలనీ, బుఖారీ షా మసీద్, వీఐపీ స్కూల్ తదితర ప్రాంతాల్లో హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఒవైసీకి మద్దతుగా ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ పాతబస్తీ అభివృద్ధికి మజ్లిస్ పార్టీ ఎంతోగాను కృషి చేయటం జరుగుతుందని, పాతనగరాభివృద్ధి మజ్లిస్ పార్టీతోనే సాధ్యమని ప్రజలంతా గాలిపటం గుర్తుకు తమ ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అక్బర్‌బాగ్ డివిజన్ కార్పొరేటర్ మినాజుద్దీన్, మజ్లిస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎంఐఎం జెండా ఎగురవేస్తాం..

మాదన్నపేట: హైదరాబాద్ పార్లమెంటరీ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ భారీ మెజారిటీతో గెలుస్తుందని యాకుత్‌పురా నియోజకవర్గం ఎమ్మెల్యే మెరాజ్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం సంతోష్‌నగర్ డివిజన్‌లో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతబస్తీని ఏ పార్టీ పట్టించుకోదని, ఒక్క ఎంఐఎం పార్టీ మా త్రమే అభివృద్ధి చేసిందన్నారు. ఈకార్యక్రమంలో సంతోష్‌నగర్ డివిజన్ ముజఫర్ హుస్సేన్, నియోజకవర్గం ఇన్‌చార్జి అరాఫత్, సీనియర్ నాయకులు సాధిక్ సిరాజ్ పాల్గొన్నారు.

అసదుద్దీన్ ఒవైసీకి మద్దతుగా ప్రచారం..

ప్రచారంలో పాల్గొన్న ఎంఐఎం పార్టీ ఎమ్మెల్యే మెరాజ్ హుస్సేన్ ,కార్పొరేటర్ ముజఫర్

మలక్‌పేట: మలక్‌పేట నియోజకవర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తున్న ఎంఐఎం పార్టీకి ఓటేసి అసదుద్దీన్ ఒవైసీని మరోసారి గెలిపించాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల కోరారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాత మలక్‌పేట డివిజన్‌లోని అగ్రికల్చర్ కార్యాలయం, ఖుతుబ్‌షాహి మసీద్ వీధి, చున్నుమియా కాబాడా, సాలార్ యే మిల్లత్ వాటర్ ప్లాంట్, వాటర్ ట్యాంక్ తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ ప్రచారాన్ని నిర్వహించారు. ఎంపీగా అసదుద్దీన్‌ను గెలిపిస్తే కేంద్రం నుంచి నిధులు తెచ్చి మరింత అభివృద్ధి చేస్తారని అన్నారు.

బీజేపీకి ఓటేస్తే డ్రైనేజీలో వేసినట్లే

రంజిత్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేస్తున్న బాలకిషన్, దయాకర్‌రెడ్డి

ఆర్కేపురం, ఏప్రిల్ 26 : బీజేపీకి ఓటేస్తే డ్రైనేజీలో వేసినట్లేనని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బేర బాలకిషన్, పారుపల్లి దయాకర్‌రెడ్డి, ఆకుల అరవింద్ కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సరూర్‌నగర్ డివిజన్‌లో రంజిత్ రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతత్వ శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతున్న రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చేయడానికి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటెయ్యాలని ఓటర్లకు సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండని బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి ఓటేస్తే వృథా అవుతుందన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న రంజిత్‌రెడ్డిని గెలిపిస్తే చేవెళ్లను అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు.

హామీలు నెరవేర్చని కాంగ్రెస్‌ను ఓడించాలి

వెంకటేశ్వర కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణిఅంజన్

ఆర్కేపురం, ఏప్రిల్ 26 : వంద రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా సరూర్‌నగర్ డివిజన్ వెంకటేశ్వర కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలో వచ్చి వాటిని అమలు చేయకుండా పబ్బం గడుపుతున్న కాంగ్రెస్‌ను ఓడించాలనే ఉద్దేశంతో ప్రజలు ఉన్నారని తెలిపారు. ఈ ప్రాంత సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే సత్తా కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి ఉందని, అందుకోసం బీజేపీ కి ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలి

రామంతాపూర్ : గాంధీనగర్‌లో ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్నానాగేశ్వర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు

రామంతాపూర్, ఏప్రిల్ 26 : నమ్మకమైన నాయకుడు బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్నానాగేశ్వర్ రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రామంతాపూర్ డివిజన్ గాంధీనగర్, శ్రీరామాకాలనీలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించి రాగిడిని గెలిపించాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాలో అనేక ప్రజా సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు రేపాక కుమారస్వామి, మధుసూదన్‌రెడ్డి, ముస్తాక్,జంగయ్య, జహంగీర్, డాన్ శీను, శ్రీనివాస్‌రెడ్డి, సూరంశంకర్, పవన్, శ్రీనివాస్, ధనుంజయ్‌గౌడ్, సాగర్, టోని, ఆపిల్, గోపిచారి, సంధ్య, జానకి, స్వప్న, రాధమ్మ పాల్గొన్నారు.

బీజేపీకి ఓటుతో బుద్ధి చెప్పాలి

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీ జంగారెడ్డి

కందుకూరు, ఏప్రిల్ 26 : బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు.మండల పరిధిలోని మాదాపూరు తదితర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 10 సంవత్సరాల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. బీజేపీ మత రాజకీయాలను ప్రోత్సహిస్తుందని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లను అడగాలని కోరారు. కార్యక్రమంలో అందుగుల సత్యనారాయణ, సాయిలు. ఢిల్లి శ్రీధర్ ముదిరాజ్, రాణాప్రతాప్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, అయూబ్, కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మహేందర్, ప్రవీణ్, అనిల్,బలరామ్ తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి శనివారం మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం సరస్వతిగూడలో ప్రారంభమై లేమూరు, అగర్‌మియాగూడ, తిమ్మాపూరు, రాచులూరు, బేగంపేట్ తదితర గ్రామాల్లో రోడ్ షో నిర్వహిస్తారని తెలిపారు. పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

పండ్లు విషతుల్యం..

- పక్వానికి రసాయనాలు వాడుతున్న వ్యాపారులు
- చోద్యం చూస్తున్న అధికారులు

ఎల్బీనగర్, ఏప్రిల్ 26: వేసవి కాలం రాగానే మామి